VICTORY
విక్టరీ

# మాండూక్యోపనిషత్సారము



ఆకెళ్ళ పార్వతి

# మాండూక్యోపనిషత్సారము

అకెళ్ళ పార్వతి

వెల : రూ. 120 - 00

# విషయసూచిక


**ప్రథమ ప్రకరణము -**

ఆగమ ప్రకరణము 1

**ద్వితీయప్రకరణము -**

వైతథ్య ప్రకరణము 65

**తృతీయ ప్రకరణము -**

అద్వైత ప్రకరణము 109

**చతుర్ధ ప్రకరణము -**

అలాతశాన్తి 178

**అంతిమ సత్యము** 263

**ఆత్మతత్వ స్థితి** 266

ఆరాధన
ధార్మిక మాసపత్రిక
'ధార్మిక భవనము', బొగ్గులకుంట, తిలక్‌రోడ్, ఆబిడ్స్, హైదరాబాద్-500001,
ఫోన్ - 040-24752075, **e-mail : aradhanamonthly@yahoo.co.in**

**బ్రహ్మోభట్ల శశిధరశర్మ**
ఎమ్.ఎ., ఎమ్.ఫిల్ (పి.హెచ్.డి), (సంస్కృతం), ఎమ్.ఎ. (తెలుగు)
**ఉపసంపాదకులు**

# ఉపోద్ఘాతము

ఉప, ని ఉపసర్గంతో కూడి సద్ ధాతువునకు 'క్విప్' ప్రత్యయం చేరగా ఉపనిషద్ అను శబ్దము నిష్పన్న మగుచున్నది. ఈ ధాతువునకు 'విశరణ' గత్యవసాధనార్థములలో ప్రయోగం ఉండుట వలన ఉపనిషత్తు అంటే విశరణము (అవిద్యానాశనము), గతి (బ్రహ్మప్రాప్తి) అవసాదనం (గర్భనరక నివృత్తి) కలిగించు విద్యను ఉపనిషద్‌గా కూర్చబడినదని అర్థం. 'నిషద్' అనగా కూర్చొనునట్టిది. ఉప అంటే సమీపమని అర్థము. దేనికి సమీపము అను సంశయం కలుగుట సహజమే ! పరమతత్త్వమున సమీపమున జేరి కూర్చొను నట్టి జ్ఞానమే ఉపనిషత్తు అని పిలువబడుచున్నది. ఉప (వ్యవధానరహితమైన) ని (సంపూర్ణ) షద్ (జ్ఞానము) ఇచ్చునదియు అట్టి జ్ఞానమును ప్రతిపాదించునదియు ఉపనిషత్తుయని పిలువబడుచున్నది.

ఉపనిషత్తులే వేదాంతములుగా పిలువబడుచున్నవి. వేదములలో వివరింపబడిన కర్మకాండనే బ్రాహ్మణములలోను, ఉపాసనాకాండ ఆరణ్యకములలోను ఉపనిషత్తులలో జ్ఞానకాండ వివరింపబడినది. ఇవన్నీ వేద భాగములే. భారతీయ, సంస్కృతీ సంప్రదాయ ములకు, ధార్మిక సిద్ధాంతములకు, భారతీయ తత్త్వజ్ఞానములకు మూలము ఉపనిష ద్విజ్ఞానమే. ప్రస్థాన త్రయంలో మొదటివి ఉపనిషత్తులు. వీటి తర్వాతనే "భగవద్గీతా, బ్రహ్మ సూత్రములు" వెలసినవి. ఈ ఉపనిషత్తులన్నీ శ్రవణాత్మకములు.

ఉపనిషద్ మహావాక్యకోశములో ఉపనిషత్తుల సంఖ్య 223గా చెప్పబడినవి. ముక్తికోపనిషత్తులో మాత్రము 108 మాత్రమే లెక్కింపబడినవి. వీనిలో ఆదిశంకరాచార్యుల వారు పది ఉపనిషత్తులకు మాత్రమే భాష్యం వ్రాసినారు.

**ఈశకేన కఠప్రశ్న ముండ మాండ్యూక్య తిత్తరిః**

**ఐతరేయంచ ఛాందోగ్యం బృహదారణ్యకం దశ।**

ఇవి ముక్తికోపనిషత్తులో పేర్కొనబడిన ఉపనిషత్తులు. వీటిలో ముండక, మాండూకోపనిషత్తులు మిక్కిలిప్రాచీనమని చెప్పవీలున్నవి. ఈ ముండక, మాండ్యూకోపనిషత్తులు కూడా 'అధర్వ' వేదమునకు చెందినవిగానే చెప్పబడినవి. మాండూక్యోపనిషత్తు 12 వాక్యము లేగల చిన్న ఉపనిషత్తు. ఇది నాలుగు పాదములుగా విభజించబడి ఓంకార పరముగా పరబ్రహ్మ తత్త్వమును ఉపదేశించును. ఇది శంకరాచార్యుల గురువైన గౌడపాదాచార్యుల వారు దీనికి కారికను వ్రాసినారు. శంకరుని అద్వైత వాదనకు మూలమని ప్రసిద్ధి.

ఉపనిషత్తులన్నీ శాంతి పాఠములతో ఆరంభించి శాంతి పాఠములతోనే ముగియుచుండును. వేదాధ్యయన సమయంలో కూడా శాంతి మంత్రములను పఠించుట సంప్రదాయము. ఋషులు శాంతికాములు, ప్రతి పాఠము చివర 'ఓం శాంతిః శాంతిః శాంతిః' అని చెప్ప బడుటచేత ఇహలోకములో మానవుడు అనుభవించే తాప సముదాయము అంతా శాంతించి, మానవ జన్మ లక్ష్య సిద్ధికి తోడ్పడవలెనను భావము ఇందులో నున్నది. ఈ తాపములు (Tensions) ఆది భౌతిక, ఆధిదైవిక, ఆధ్యాత్మిక అని మూడు విధములుగా నుండుటచే శాంతి అనే పదము మూడుసార్లు ఉచ్చరింపబడుచున్నది.

ఆర్వాచీన మన శాస్త్రవేత్త అయిన ఫ్రాయిడ్ సిద్ధాంతాన్ని అనుసరించి మనసు నాలుగు విధాలయిన అవస్థలను పొందుతుందని సిద్ధాంతీకరించడానికిగల మౌలిక సూత్రము మనకు మాండూక్యోపనిషత్తులోనే దర్శనమిస్తుంది. జాగ్రత్, స్వప్న, సుశుప్తి అవస్థలు ఇందులో పేర్కొనబడినాయి. ఆత్మకు మొట్టమొదటి అవస్థ జాగ్రదవస్థే. దాని తర్వాత స్వప్నావస్థ వివరింపబడుతుంది. దీనినే అంతఃప్రజ్ఞ అని అంటారు. ఈ స్వప్నావస్థలో స్వప్న వ్యవహారమంతా మానసికమే. వ్యక్తికి స్వప్నము శరీరంతో ప్రమేయం లేని అనుభూతి. ఇది ఏకాంత అనుభవము. ఇంకా వివరంగా చెప్పాలంటే స్వప్నాధిపతి తైజసులు. తైజస్సు అంటే ప్రకాశము లేదా కాంతి. ఈ స్వప్న చైతన్యమంతా తేజస్సుతో ఉంటుంది కాబట్టి తైజసుడనేవాడు స్వప్నాధిపతి అయినాడు. ఇక సమిష్టి సూక్ష్మస్వరూపుడు హిరణ్యగర్భుడే.

**ప్రపంచో యదివిద్యేత నివర్తేత న సంశయః**

**మాయా మాత్రమిదం ద్వైత మద్వైతం పరమార్థతః**

(మాండూక్యోపనిషత్తు 17వ కారిక)

సృజించబడిన ఈ విశ్వము సత్యమైతే అది అంతమై ఉండేది. ఇది ఒక భ్రాంతి. దానికి ఉనికి లేదు. అంటే బ్రహ్మ ఒక్కటే పరమ సత్యమని దీని అర్థము. ఇక్కడ మనము ఒక విషయాన్ని గ్రహించాలి. ద్వైత విశ్వానికి ఉనికి లేదు. ఈ విశ్వము ద్వైతమైనపుడు అది ఉన్నంత సేపు ఏకత్వ భావన ఎలా కలుగుతుందని సందేహం ? శంకరుని అద్వైత భావనకు ఇది పరాకాష్ట.

**ఏక ఏవ దిధా భూత్వా ద్విధాచ బహుధా తథా**

**తత్ బహుత్వం విమృష్టం చేత్ ఏక ఏవాఽవ శిష్యతే ॥**

అంటే ఒకటి రెండై, రెండు అనేకములు అయినప్పటికి ఆ అనేకత్వాన్ని బాగా పరిశీలించినట్లయితే చివరికి మళ్ళీ ఒకటే మిగులుతుంది. ఉపనిషద్వాక్యమైన "ఏకం సత్ విప్రాః బహుధా వదంతి" దానికి ఇదియే తార్కాణము. ఒకే సత్‌ను పండితులు అనేక రకాలుగా చెప్పినప్పటికి దాని మూల తత్త్వము ఒక్కటే. దేవతలు ఎందరున్నా పరతత్త్వ మొక్కటే.

**ఉపాసకానం హితార్థాయ బ్రహ్మణో రూపకల్పనా**

దేవతలెందరో ఉన్నా పరతత్త్వమొక్కటే, అందులో అదియే నిర్గుణ పరబ్రహ్మము.

పరబ్రహ్మమును గూర్చిన పరతత్త్వ చింతనములో మూలమైనవి ఆత్మ, అనాత్మ, ఆత్మతత్త్వమును తెలుసుకోవడానికి కావలసిన ఉపకరణ సాధనమే అనాత్మ. అంటే శరీరన్నమాట. శరీరమంటే ఉపాధి. ఉపాధి లేకుండా ఆత్మతత్త్వము తెలుసుకోవడం సాధ్యంకాదు. అందుచేత శరీరాంతర్గతమైన ఆత్మతత్త్వనిరూపణమునకు అనాత్మ కారణమగు చున్నది. దీనినే Medical Science (వైద్య పరిభాష)లో Anotony అంటారు. దీనిని సరిగ్గా అర్థం చేసుకుంటే దాని మూలరూపం అనాత్మ అవుతుంది.

ఈవిధంగా మాండూక్యోపనిషత్తును గూర్చి వివరించాలంటే అదే ఒక పెద్ద గ్రంథమౌతుంది. అందుకే శంకర భగవత్పాదులవారు ప్రస్థానత్రయములో మొట్టమొదటిగా ఉపనిషత్తుల గూర్చి వివరించి, తర్వాతనే ఉపనిషత్ సారమైన భగవద్గీతను కూడా వివరించారు. దీని తర్వాతనే బ్రహ్మసూత్రాలు. ఈ విధంగా ఉపనిషత్తులనేవి వేదాంగములుగాను, వేదముల చివరపేర్కొనబడుటచే వేదాంతములుగా పేర్కొనబడినవి. ఇదే భారతీయ వేద విద్య రహస్యము.

**- ఇతిశమ్ -**

గణేశాయనమః

# మాండూక్యోపనిషత్సారము

## తొలిపలుకు

ఉపనిషత్తు ఎందుకు చదవాలి? ఉపనిషత్తు చదివితే వచ్చే ప్రత్యేక లాభమేమిటని ప్రశ్నిస్తారు. వేదములు మానవ జీవితమునకు ప్రాతిపదిక, వేదమార్గము జీవితాభివృద్ధికి బంగారు బాట, వేదసారమే ఉపనిషత్తులు, ఉపనిషత్తులు వందపైనే వున్నప్పటికీ మండ్యూ కోపనిషత్తు తలమానికము. మాండూక్యోపనిషత్తు మానవ జీవితమును సంపూర్ణముగా విచారించి మానవ జీవిత గమ్యమును తెలియజేసింది. ఆత్మజ్ఞానము ఏమిటి? దానిని ఎలా పొందాలి? ఎందుకు పొందాలి? అను వాటిని తెలియజేయుటే ఈ ఉపనిషత్తు సారాంశము.

"జ్ఞానుల సమయము ఆత్మానందముతో గడచిపోతూ వుంటే సామాన్యుని సమయము, ధనాన్వేషణ, భోగలాలసతో గడిచిపోతుంది". ఈనాటి మానవుని జీవితము లౌకికానందమును పొందుటే ధ్యేయముగా నడుస్తోంది. ఈనాటి మానవునికి సత్యాన్వేషణకై సమయము లేదు. జీవిత ముఖ్యోద్దేశ్యమును మరచిపోయి విశ్వానుభవములో జీవితము గడిచిపోతోంది. జీవితమును గడుపుతున్నారు. నాగరికత ముసుగులో మానవజీవితము అభ్యుదయమనుకొంటూ, జన్మనుంచి మృత్యువు వరకూ భోగలాలసతో జీవితము గడుపుతారు.

**"బాలస్తావత్ క్రీడాసక్తః తరుణస్తావత్ తరునీ సక్తః**
**వృద్ధ స్తావత్ చిన్తాసక్తః పరసే బ్రహ్మణి కోపినసక్తః**

బాల్యమంతా ఆటలతో, యౌవనము తరుణులతో, వృద్ధాప్యము చింతా విచారము లతో గడుపుతారు. పరబ్రహ్మపై ఆసక్తి ఎవ్వరూ చూపించరు అని శ్రీ శంకరాచార్యులవారు ఎప్పుడో తెల్పారు. ఆత్మ సాక్షాత్కరమొక్కటే జీవనగమ్యమని తెలిపారు. ప్రాచీన ఋషులు మానవాభ్యుదయమునకై తాము తమ ధ్యానమలో దర్శించి పొందిన జ్ఞానమును ఉపనిషత్తు లుగా పొందుపరిచారు. మాండూక్యమహాముని ధ్యానములో దర్శించి పొందినదే మాండ్యూ కోపనిషత్తు. ఆసిక్తి కల జిజ్ఞాసవులకు జ్ఞానప్రాప్తిని కల్గించేది మాండ్యూకోపనిషత్తు. ఇది సంపూర్ణ అనువాదము కాదు. దీని వ్యాఖ్యానమును ప్రతీ ఒక్కరికీ అర్ధమగు రీతిలో మలచబడింది. అందుకై వీలైనంత సులభశైలిలో రాయడమైనది. విజ్ఞులు పద దోషములు ఏమైన వుంటే పెద్దమనస్సుతో వాటిని మన్నిస్తారని మనసారా కోరుకుంటున్నాను.

**- ఆకెళ్ళ పార్వతి**

# అంకితము

ఈ గ్రంథము నా విద్యాభ్యాసము,

ఉన్నతికి ప్రోత్సహించి సమస్తమునకూ తానై నిలిచిన

మా అమ్మ **సూర్యకాంతమ్మకు** సమర్పిస్తున్నాను.

**- ఆకెళ్ళ పార్వతి**

గణేశాయనమః

# మాండూక్యోపనిషత్సారము

## ఉపోద్ఘాతము

ప్రపంచములో ఎన్నో సంస్కృతులు కాలగర్భములో కలిసిపోయాయి. భారతీయ సంస్కృతి మాత్రము ఈనాటికీ చెక్కుచెదరక ఎంతో చైతన్యవంతమై విశ్వపరముగా అనేక ప్రశంసలు పొందుతోంది. దానికి కారణము భారతీయ వేదవిజ్ఞానము. వేది విజ్ఞానము ఒక కాలానికి, ఒక దేశానికి పరిమితమైనవి కాదు. వేదములు విశ్వవ్యాప్తము వేదవృక్షము రక్షింపబడితే అది ఐహిత, అముష్మిక సుఖములను ప్రసాదిస్తుంది.

వేదములు పురుషరచితాలు కావు. అవి పరమాత్మ నుండి ఉద్భవించినట్లు శృతులు చెప్తున్నాయి. "వేదం పరమపురుషుని నిశ్వాసం" అని బృహదార్ణ్యకం చెప్తోంది. కొందరు మహర్షులు తమ తపోబలముచే వేద మంత్రాలని దివ్యదృష్టితో దర్శించారు. వారి వలన విశ్వమానవులకు వేదములు ప్రాప్తించాయి. వేదములు విశ్వనిది కనుక వాటిని నిల్పుకొనుటకు ఋషులు ఎన్నో జాగ్రత్తలు వహించారు. వేదముల నుండి ఉపనిషత్తులు వచ్చాయి. ప్రతీ వేదము సంహిత, బ్రాహ్మణము, అరణ్యకము, ఉపనిషత్తు అనే నాలుగు భాగములు కల్గి వుంటుంది. వేదముల సారమే ఉపనిషత్తులు.

శ్రీ శంకర భగవత్పాదులు ఉపనిషత్తు సంసార మూలమైన అవిద్యను నాశనము చేసి బ్రహ్మైక్యాన్ని కలిగించేదని స్పష్టము చేశారు. ఉపనిషత్తులు పరబ్రహ్మప్రాప్తిని కలిగించి జన్మరాహిత్యము నొసగుతాయి. మొత్తము ఉపనిషత్తులు వంద పైనే వున్నప్పటికీ వాటిలో

**'ఈశ, కేన, కఠ ప్రశ్న ముండ మాండుక్య తిత్తిరిః**
**ఐతరేయంచ ఛాందోగ్యం బృహదారణ్య మేవచ.**

ఈ పది ఉపనిషత్తులు ప్రధానమైనవిగా పరిగణించబడినాయి. ఉపనిషత్తులయందు మాండ్యూరము తలమానికము. ప్రాచీన ఋషుల విశేష విజ్ఞానమే ఉపనిషత్తులు. ఉపనిషత్తులలో వారు తమ నామములు తెలియజేయలేదు.

శాశ్వత దైవత్వ అనుభవమే వారి లక్ష్యము. ఈ సత్యమునే ఉపనిషత్తులు బోధించాయి. వంద పైనే వున్న ఉపనిషత్తులన్నింటినీ చదవలేకపోయినప్పటికీ వాటి సారమంతా మాండూక్యోపనిషత్ ఇస్తుందని శ్రీ శంకరాచార్యులు తెలియజేశారు. శ్రీ మాండూక్యమహాముని ఈ ఉపనిషత్తును తమ ధ్యానములో దర్శించారు. కనుక మాండ్యూకోపనిషత్తు అనబడు తుంది. ఈ ఉపనిషత్తు అన్ని ఉపనిషత్తులలో కంటే చిన్నది. ఈ ఉపనిషత్తు ఆత్మ జ్ఞానమును బోధిస్తుంది. శ్రీ గౌడపాదులు బదరికావనములో శ్రీమన్నారాయణునిపై తపమొనరించి ఆయన సాక్షాత్కారమును పొంది శ్రీమన్నారాయణుని ద్వారా ఆత్మ జ్ఞానమును పొందిన జ్ఞాని. గౌడపాదులు మాండూక్యోపనిషత్తు తెలియజేసిన పరమ సత్యమును రెండువందల పదిహేను శ్లోకములలో కారికరూపములో తెలియజేశారు. శ్రీ గౌడపాదులు ఈ ఉపనిషత్తు యొక్క పన్నెండు మంత్రములపై కారిక వ్రాసి ఉపనిషత్తుకు సార్థకతనిచ్చారు. కారిక వివరణ లేని ఉపనిషత్తు ఉప్పులేని ఆహారములా వుంటుంది. కారిక ఉపదేశ గ్రంథము. ఇది శాస్త్రము కాదు. సాధకునికి సాధనా సూచనల నిస్తుంది.

శ్రీ గోవిందపాదులు గౌడపాదుల వారి శిష్యులు. గోవిందపాదులు శ్రీ శంకరాచార్యుల వారి గురుదేవులు, శ్రీ శంకరులవారు ఉపనిషత్తు మరియు కారికపై వాఖ్యానము వ్రాశారు. ఆత్మజ్ఞానము లేక బ్రహ్మజ్ఞానము, ఈ ఉపనిషత్తు బోధ.

వేదాంతతత్త్వ మందలి అతిముఖ్యమైన ప్రశ్న, సత్యమేది? పరమసత్యమేది? దీనికి సమాధానమీ ఉపనిషత్తు చెప్పింది. ఎటువంటి బేధమూ లేని ఏకత్వమే సత్యము. గౌడపాదులు తమ హేతువాదముతో తర్కకారణములతో శుద్ధచైతన్యమొక్కటే పరమ సత్యమని ఋజువుచేశారు. మానవుడు సంపూర్ణజ్ఞానము, అనుభవమునూ పొందనిదే అంతిమసత్యమును గ్రహించుట అసాధ్యమని తెల్పారు.

గౌడపాద కారిక ఆత్మకు తప్ప మరి వేరే దేనికీ ఉనికి లేదని చెప్పింది. గౌడపాదుల వారి సిద్ధాంతము అజాతవాదము. వారు సృష్టి సిద్ధాంతమును అంగీకరించలేదు. వారి సిద్ధాంతము కారణఫలితముల ఉనికినంగీకరించదు. బాహ్యవిశ్వమునకు ఉనికి లేదు. బాహ్యవిశ్వమొక భ్రాంతి.

ఉపనిషత్తు బోధనా విధానము అన్నింటియందూ ఒక్కటే. అది జిజ్ఞాస కలిగివున్న శిష్యునికి, జ్ఞానియైన గురువు యిచ్చు జ్ఞానబోధ. పూర్వకాలములో ఉపనిషత్తులు గురుముఖతః బోధించబడేవి. మాండూక్య ఉపనిషత్తు ఓమ్ చిహ్నము

ద్వారా తన సందేశమును అందించింది. ఇందు బోధ జాగ్రత్, స్వప్న, సుషుప్తావస్థలతో ప్రారంభమై తురీయమునకు తీసుకువెడుతుంది. మాండూక్యోపనిషత్తు అంతిమసత్యమును తెలియజేయుచిహ్నము 'ఓం' యని తెల్పింది. ఓం త్రిగుణాత్మకమైన మూడు అక్షరముల సముదాయము. అవి అ-ఉ-మ. ఈ మూడు అక్షరములే మానవుని సంపూర్ణ జీవితానుభవమైన మూడు అవస్థలను తెలియచేస్తాయి. ఓం విశ్వానికి శబ్ధ ప్రతీక. ఓమ్ బ్రహ్మచిహ్నముగా తెలుపబడింది. ఓమ్ ఉచ్ఛారణ శబ్ధజాలమంతటా వుంటుంది. ఓమ్-శబ్ధ బ్రహ్మ అనబడుతుంది. ఓమ్ విశ్వమందలి భిన్న శబ్ధములకు మూలము. గౌడపాదులు అంతిమసత్యమును ఓం ద్వారా వివరించారు. వారి కారికలు నాల్గు భాగములుగా విభజింపబడినది. అవి 1. ఆగమ, 2. వైతథ్య, 3. అద్వైతము, 4. ఏకత్వము, అలాత శాన్తి. మాండ్యూకోపనిషత్తు ఈ నాల్గు ప్రకరణము ద్వారా ఆత్మ బోధను అందించింది. ఈ బోధను అందుకొన్న మానవుని జీవితము ధన్యమౌతుంది. పశుపక్షులలో లేని విశిష్టమైన జ్ఞానాన్ని మానవుడు పొందినప్పటికీ, విషయాసక్తుడై భోగలాలసమైన జీవితాన్ని గడుపుతూ పరమాత్మను గూర్చి ఏమాత్రమూ చింతించడు.

వేదాంతము మానవుని జీవితమును దిగజార్చి తమ గృహములను వదిలి అరణ్యములకు పొమ్మని తెలుపదు. ఏ జంతువూ జీవితమును సమస్యగా భావించదు. కానీ మానవుడు తన సమస్యను తానే సృష్టించుకొంటాడు. మహాత్ములు జీవనసూత్రములనూ, విలువలనూ లోకమునకందించినప్పటికీ ఈనాటి మానవుడు వాటిని వుపయోగించుకొనే స్థితిలో లేడు. చైతన్య విశ్వమును ద్వైత విశ్వముగా భావించుటే మానవుని సమస్య. దర్పణము చెదిరిన రూపమును చూపిస్తోందంటే లోపము అసలు స్వరూపముది కాదు. చెదిరిన దర్పణముది. మానవునికి జన్మభారము కాకుండా జీవితగమ్యమును తెలిపి జీవించే మార్గమును ఉపనిషత్తు చూపిస్తుంది. క్రమబద్ధ జీవితము మనస్సుకు స్థిరత్వమునిస్తుంది. స్థిరత్వము కల్గిన మనస్సు చంచలత్వమును కోల్పోయి వివేక విచక్షణలు కల్గి ప్రతీసమస్యకూ సరైన నిర్ణయము లను తీసుకొనగల్గుతుంది. మానవుడు జీవితపు విలువలు తెలుసుకొని జీవించగల్గుతాడు. అప్పుడు జీవితము అర్ధవంతమౌతుంది. జీవితమును తెలుసుకొని జీవించగల్గుతాడు. జీవితసత్యమును తెలుసుకొని జీవించిన వ్యక్తి జీవితము విజయవంతమౌతుంది. మానవుడు తనను తాను తెలుసుకొనుటకు ప్రయత్నించాలి. దానికి సత్యాన్వేషణ చేయాలి. ధ్యానము ద్వారా తనను తాను తెలుసుకొనగల్గుతాడు, తాను తనను తెలుసుకొన్న వ్యక్తి జీవితము ఆనందముగా, తృప్తిగా సాగిపోతుంది.

ఓమ్ ధ్యానము బ్రహ్మను చేరుస్తుంది. జాగ్రదావస్థలో విరాట్‌గా, స్వప్నమందు హిరణ్య గర్భునిగా గాఢనిద్రలో ఈశ్వరునిగా బ్రహ్మను ధ్యానించాలి. ఈ త్రివిధావస్థలనూ దాటిన తరువాత స్థితి తురీయము. అది జీవత్మా పరబ్రహ్మ లేక శుద్ధ చైతన్యమును చేరిన స్థితి అప్పుడు ఆ వ్యక్తే బ్రహ్మ.

ఈ విధముగా ఓమ్ జీవితగమ్యమున చేరుటకు సహాయము చేస్తుంది. వ్యక్తి ఎప్పుడూ బ్రహ్మే. అజ్ఞానముతో నిండి మనస్సు యుండట వలన దీనిని తెలుసుకోలేదు.

దైవకృప వల్లనే వాస్తవమును గ్రహించి తురీయావస్థను పొందగల్గుతారు. భగవంతుని పట్ల భక్తి, ప్రేమను పెంపొందించుకోవాలి. భగవత్కృప వల్లనే వేదాంతసత్యమును తెలుసుకొనగల్గుతారు. ఈ కాలపు మానవులు ఉపనిషత్తు చదువుటకు విముఖతను చూపిస్తున్నారు. బహుకొద్దిమంది మాత్రము చదువుటకు వెనుకాడరు. దీనికి కారణము ఉపనిషత్తులోని విషయము సరిగా అర్ధము కాకపోవుటే. భాష కఠినపదజాలముతో కూడివుండుట కూడా ఒక కారణము కావచ్చు. దీనిని దృష్టిలో వుంచుకొని ఈ ఉపనిషత్తు వీలైనంత వరకు సరళ భాషలోనే వ్రాయుట జరిగింది.

మానవుని జన్మకు అర్ధమును తెలియజేసేది ఉపనిషత్తు. ఎందుకు జన్మించామో, జీవితానంతరం ఏమి జరుగుతుందో తెలియక జీవనసంఘర్షణతో వ్యామోహములతో జీవితము గడిచిపోతుంది. ఈ జన్మకు అర్ధమును తెలిసి జీవితగమ్యమును, జీవిత ముఖ్యోద్ధేశ్యమును తెలియజేసేది ఉపనిషత్తు.

గౌడపాదులవారి బోధలు సత్యప్రాప్తికై తీవ్రకాంక్ష కలవారికి మాత్రమే ఉపయోగపడ గలవు. ఇందు గౌడపాదులు తత్వసమస్యలను విజ్ఞానపరముగా బోధించారు. పరిణామంలో చిన్నదైనప్పటికీ మాండ్యూకోపనిషత్తు అన్ని ఉపనిషత్తుల ఉపదేశమును అందజేసింది. సాధకుని జ్ఞానప్రాప్తికి మాండూక్యోపనిషత్తు ఒక్కటే చాలు.

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**– ఆకెళ్ళ పార్వతి**

# మాండూక్యోపనిషత్సారము

## ప్రధమ ప్రకరణము

శుక్లాంబరధరం విష్ణు శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాన్తయే ॥

గురు బ్రహ్మ గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః ।
గురు సాక్షాత్ పరంబ్రహ్మ తస్మైశ్రీ గురవేనమః ॥

**ఆగమ ప్రకరణము :**

ఉపనిషత్తులలోకెల్ల శ్రేష్ఠమైనది మాండూక్యోపనిషత్తు. మాండూక్య మహాముని దీనిని తమ ధ్యానములో దర్శించారు కనుక ఈ ఉపనిషత్తు మాండూక్యోపనిషత్తు అనబడుతుంది. ఈ ఉపనిషత్తు సారాంశము ఆత్మజ్ఞానము. ఆత్మజ్ఞానము లేక బ్రహ్మ జ్ఞానమును సామాన్యునికి కూడా అర్ధమగురీతిని ఉపనిషత్తు వివరించింది. శ్రీ గౌడపాదుల శ్రీ శంకరాచార్యులవారి గురువైన శ్రీ గోవిందపాదుల వారికి గురుదేవులు. శ్రీ గౌడపాదులు ఈ ఉపనిషత్తుకు కారిక వ్రాశారు. కారిక ఉపనిషత్ బోధను అతి విపులముగా వివరించింది. ఈ ఉపనిషత్తు అన్ని ఉపనిషత్తుల కంటే అతిచిన్నది. ఇందు కేవలం పన్నెండు మంత్రములు ఉన్నాయి. అయినప్పటికీ ఇవి జ్ఞానానికి జ్ఞానము.

ప్రథమ ప్రకరణమైన ఆగమ ప్రకరణము ఉపనిషత్తు యొక్క పన్నెండు మంత్రాలను విస్తరించి చెప్తుంది. మానవుని జీవితకాలమందు ఎప్పుడో ఒకప్పుడు ఈ జన్మకర్థమేమిటి? ఈ సమయగతికి అర్థమేమిటి? అను ప్రశ్నలు ఉదయిస్తాయి. దానితో సత్యాన్వేషణ ప్రారంభమౌతుంది. ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానము ఈ ఉపనిషత్తు ఇస్తుంది. ఈ ఉపనిషత్పఠనము జ్ఞానమార్గములో పయనించు సాధకుని ప్రోత్సహించి మార్గము చూపిస్తుంది. మాండూక్య ఉపనిషత్తులోని ప్రథమాధ్యాయము గౌడపాదకారిక తో కలిసి శాస్త్రీయ గ్రంథమనబడుతుంది. ఈ ఉపనిషత్తును కారిక ద్వారా శ్రీ గౌడపాదుల వివరించారు. ఈ కారిక ఉపనిషత్ బోధను తర్కకారణములతో ఋజువు చేస్తుంది. ఈ ఉపనిషత్ బోధను సరిగ్గా అర్థము చేసుకొనుటకు కారిక ఉపనిషత్తుకు నావను నడుపు నావికుని వంటిది. ఆగమ ప్రకరణముతో కారిక మొదలౌతుంది. కారిక సాధనా గమ్యమును చేరు సూచనలిస్తుంది. కనుక ఉపదేశ గ్రంథమని కూడా పిలువ బడుతుంది. గౌడపాదులు కారిక ద్వారా మానవుని జీవితమందలి ముఖ్యమైన మూడు అవస్థలూ అయిన జాగృత్, స్వప్న, సుషుప్తులు మూడింటిలోనూ వున్న చైతన్యటైక్యతను వివరించారు. ఈ విషయంలో గౌడపాదులు అనన్యులు, ఆయన కేవలం జాగ్రదవస్థను మాత్రమే వివరించముతో తృప్తిపడలేదు. త్రివిధానవస్థలనూ వాటి అనుభవములనూ కూలంకషంగా వివరించి, వీటికతీతమైన నాల్గవ అవస్థయైన తురీయమును తెలియజేశారు. ఇందలి ప్రథమ శ్లోకము ఓమ్ యొక్క ప్రాధాన్యతను తెలియజేయు ప్రార్థన. గౌడపాదుల వారి బోధ సత్యాన్వేషులను సత్యమునకు చేరుస్తుంది.

**ప్రార్థన :**

**ఓమ్ భద్రం కర్ణేభిః శృణుయామ్ దేవా**
**భద్రం పశ్యేమా క్ష భిర్యజత్రాః**
**స్థిరైర ఙ్గై స్తుష్టువామ్ సస్తనుభి ర్వ్యశేమ దేవహితం యదాయుః**
**స్వస్తి నః ఇన్ద్రో వృద్ధశ్రవాః స్వస్తినః పూషా విశ్వదేవాః**
**స్వస్తి నస్తార్క్షర్యో అరిష్టనేభిః స్వస్తినో బృహస్పతి ర్ధధాతు**
**ఓం శాంతిః శాంతిః శాంతిః**

పరమేశ్వరా! ఎల్లప్పుడూ మా కర్ణములు మంచి మాటలనే వినాలి. మా నేత్రములు ఏది ఉత్తమమో దానినే చూడాలి. ఆయుర్ధాయమున్నంత వరకూ నీ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Mandukyopanishatsaramu**

* * *